మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 38 | బుధవారం | 09 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4


## కనీస వేతనం అమలు చేయాలి



3లో..

□ శ్రీశైలంలో సీఎం చంద్రబాబు పర్యటన

□ జులై తొలివారంలోనే నిండిన జలాశయం

□ రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యం

□ జీడిపల్లి, కుప్పానికి నీటి విడుదలకు గడువు నిర్దేశం

□ గత ప్రభుత్వం సీమను పట్టించుకోలేదని విమర్శ



## 4 గేట్లు ఎత్తి కృష్ణమ్మకు

# జలహారతి

మన గళం, శ్రీశైలం : నేడు శ్రీశైలంలో పర్యటించిన ఏపీ సీఎం చంద్రబాబు, కృష్ణమ్మకు జలహారతి సమర్పించి, ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పాల్గొన్నారు. ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడానికి ముందు శ్రీశైల మల్లన్నకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయలసీమను రతనాల సీమగా మార్చాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. మల్లన్న ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. “నా జీవితంలో ఇది అత్యంత సంతోషకరమైన రోజు. జులై మొదటి వారంలోనే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారడం శుభపరిణామం. జలాలే మన నిజమైన సంపద, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 200 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది” అని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమను ఎవరూ కాపాడలేరని చాలామంది అన్నారని, కానీ స్వర్గీయ ఎన్టీఆర్ ఆ పరిస్థితిని మార్చేందుకు నడుం బిగించారని గుర్తుచేశారు.

**- సాగునీటిపై నిర్దిష్ట లక్ష్యాలు**

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చంద్రబాబు స్పష్టం చేశారు. జీడిపల్లికి నీటిని తీసుకెళ్లే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని హామీ ఇచ్చారు. ఈ నెల 15వ తేదీ నాటికి ఆ

2లో..





# వీడనున్న మిస్టరీ!

- 241 మంది మృతికి కారణాలపై కొనసాగుతున్న దర్యాప్తు
- విమానం బ్లాక్ బాక్స్‌ల డేటాను విశ్లేషిస్తున్న అధికారులు

మన గళం, న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఈ ఘోర దుర్ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు సమర్పించింది. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 241 మందిని బలిగొన్న ఈ ప్రమాదంపై దర్యాప్తు

2లో..

## 67 మంది ప్రాణాలు

# కాపాడిన కుక్క



మన గళం డెస్క్ : హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గల్లంతయ్యారు. భారీగా ఆస్తి నష్టం సంభవించగా.. వేలాది మంది నిరాశ్రయులు అయ్యారు. మరో వైపు కొండచరియలు విరిగిపడుతుండడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటివరకు 16 ప్రాంతాల్లో కొండచరియలు విరగిపడ్డాయి. ఈ ప్రమాదాల్లో 50మంది మరణించారు. ప్రభుత్వ సహాయక చర్యలు

2లో..

## జగన్ భయంకర కుట్రలకు

# తెరలేపుతున్నాడు

### - మంత్రి పయ్యావుల కేశవ్



మన గళం, అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపుతున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని

2లో..

## రియాలిటీ రంగంలో

# పెట్టుబడులు పెట్టండి

- బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
- ఏపీ రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం
- అమరావతి, విశాఖ, రాయలసీమలో అభివృద్ధిని వివరించిన లోకేశ్



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాయాద్ నౌమాన్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రస్తుతం పూర్తి అనుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా ఆయన వారికి వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని లోకేశ్ వారికి వివరిస్తూ, “సుమారు

2లో..



## రోడ్డెక్కనున్న 25 కోట్ల మంది

# కార్మికులు

- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాల పిలుపు
- పాల్గొననున్న 25 కోట్లకు పైగా కార్మికులు, ఉద్యోగులు
- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర నిరసన

మన గళం, న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పది కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి ఫోరం బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ ‘భారత్ బంద్’ లో సుమారు 25 కోట్ల మంది కార్మికులు, ఉద్యోగులు పాల్గొంటారని సంఘాల నేతలు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ విధానాలు కార్మిక, రైతు, దేశ వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ సమ్మె ప్రభావంతో బ్యాంకింగ్, బీమా, పోస్టల్, బొగ్గు

2లో..



## కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు

# కీలక వినతులు

మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు

2లో..

## మహిళలపై అభ్యంతరకర

# వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం



### ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోంది

మన గళం, అమరావతి : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు.



## ప్రసన్న కుమార్ రెడ్డిపై

# పోలీసులకు ఫిర్యాదు

మన గళం, నెల్లూరు : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇవాళ(మంగళవారం) ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి

# వీడనున్న మిస్టరీ!

బృందం తన ప్రాథమిక అంచనాలను ఈ నివేదికలో పొందుపరిచింది. గత నెల జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఈ విమానం, టేకాఫ్ అయిన కేవలం 32 సెకన్లకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు, 10 మంది సిబ్బంది, ప్రయాణికులు సహా 241 మంది సజీవ దహనమయ్యారు. అదృష్టవశాత్తు సీటు నంబర్ 11ఏలో కూర్చున్న ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదానికి గల కారణాలను ఛేదించేందుకు అధికారులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాద స్థలంలో లభ్యమైన కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్)లను విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా విమానం టేకాఫ్ అయ్యే కీలక సమయంలో పైలట్లు ప్రమాదవశాత్తు ఫ్యూయల్ స్విచ్‌లను ఆఫ్ చేశారా? అనే కోణంలో దర్యాప్తు బృందాలు దృష్టి సారించాయి. బ్లాక్ బాక్స్‌ల డేటాను, విమాన శకలాల్లో లభించిన ఫ్యూయల్ స్విచ్‌ల భాగాలను పోల్చి చూస్తున్నారు. అదే సమయంలో రెండు ఇంజిన్లు ఒకేసారి ఫెయిల్ అయ్యాయా? అనే కోణంలో కూడా విచారణ జరుగుతోంది. విమానం 400 అడుగుల కంటే తక్కువ ఎత్తులో ఉన్నప్పుడు రెండు ఇంజిన్లు ఆగిపోతే ఎలా స్పందించాలనే దానిపై పైలట్లకు శిక్షణ ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక కీలకంగా మారింది. ఈ వారంలోనే ఈ నివేదికను ప్రజలకు విడుదల చేయనున్నట్లు, దాని ద్వారా ప్రమాద కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు.

# 67 మంది ప్రాణాలు కాపాడిన కుక్క

కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఓ కుక్క 67 మంది ప్రాణాలు కాపాడింది. కుక్క విశ్వాసానికి మారుపేరు అంటారు. తన ప్రాణాలను లెక్క చేయకుండా తమ యజమానులను కంటికి రేప్పలా కాపాడుతాయి. ఇప్పటికే ఎన్నో సంఘటనలు దీనికి నిదర్శనంగా నిలిచాయి. మండి జిల్లాలోని సియాతి గ్రామంలో అర్ధరాత్రి ఒంటిగంటకు భారీ కొండచరియ విరిగిపడింది. ఈ అపాయం నుంచి కుక్క 67మందిని కాపాడింది. జూన్ 30న అర్ధరాత్రి సియాతి గ్రామంపై కొండచరియ విరిగిపడింది. ఇది జరిగే కొద్ది నిమిషాల ముందు.. గ్రామంలోని నరేంద్ర అనే వ్యక్తి పెంచుకుంటున్న కుక్క అరవడం మొదలుపెట్టింది. ఏం జరిగిందా..? అని నరేంద్ర కుక్క దగ్గరికి వెళ్లాడు. బయట జోరుగా వర్షం కురుస్తుండగా.. తన ఇంటి గోడలకు పగుళ్లు ఏర్పడి వర్షం నీరు లీక్ అవుతున్నట్లు గుర్తించాడు. వెంటనే తన ఇంట్లోని వారందరినీ తీసుకుని బయటకు వెళ్లాడు. చుట్టపక్కల వారిని సైతం అలర్ట్ చేసి ఇళ్లకు దూరంగా తీసుకుని వెళ్లాడు. అలా వారు వెళ్లిన కాసేపటికే గ్రామంపై కొండచరియ విరిగిపడింది. దీంతో కుక్కే తమ ప్రాణాలను కాపాడిందని గ్రామస్థులు చెబుతున్నారు. కుక్క అరుపులతో ప్రాణాలతో బయటపడిన వారు.. ప్రస్తుతం త్రియంబల గ్రామంలో నిర్మించిన నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ప్రభుత్వం వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించగా.. ఇతర గ్రామాల ప్రజలు సైతం ముందుకొచ్చి వారికి అండగా నిలిచారు. అయితే చాలా మంది గ్రామస్థులు రక్తపోటుతో బాధపడుతున్నారు. కాగా భారీ వర్షాలతో హిమాచల్ భారీగా నష్టపోయింది. కేంద్రం ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది.

# రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి

**మొదటిపేజీ తరువాయి** రూ.65 వేల కోట్ల వ్యయంతో అమరావతి రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయి. గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. మరోవైపు రాయలసీమలో రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి" అని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలోనే వివిధ సంస్థలు రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన గుర్తుచేశారు. ఏపీలో 'ప్లగ్ అండ్ ప్లే' పద్ధతిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని లోకేశ్ కోరారు. మంత్రి విజ్ఞప్తిపై ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, దేశంలోని 13 ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రెస్టీజ్ గ్రూప్ ఇప్పటివరకు 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో క్రిసిల్ డీఏ1o రేటింగ్ పొందిన ఏకైక భారతీయ సంస్థ ఇదే కావడం గమనార్హం.

# జగన్ భయంకర కుట్రలకు తెరలేపుతున్నాడు



మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామన్న మంత్రి పయ్యావుల.. 'గత వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు.. జగన్ నీ ఏడుపు ఇంకెంతకాలం?' అని మంత్రి పయ్యావుల కేశవ్.. వైఎస్ జగన్‌కు ఘాటుగా కౌంటరిచ్చారు.

# రోడ్డెక్కనున్న 25 కోట్ల మంది కార్మికులు



గనులు, రవాణా వంటి కీలక ప్రభుత్వ రంగ సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉందని హింద్ మజ్దూర్ సభ నేత హర్భజన్ సింగ్ సిద్ధూ తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవస్థీకృత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు ఈ నిరసనలో పాల్గొనేలా నెలల తరబడి సన్నాహాలు చేసినట్టు కార్మిక సంఘాల నేతలు వివరించారు. 25 కోట్లకు పైగా కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) నేత అమర్జీత్ కౌర్ స్పష్టం చేశారు. గతేడాది కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాకు సమర్పించిన 17 డిమాండ్ల పత్రాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. గడిచిన పదేళ్లుగా కనీసం వార్షిక కార్మిక సదస్సును కూడా నిర్వహించకపోవడం కార్మికుల పట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిదర్శనమని విమర్శించాయి. పార్లమెంటు ఆమోదించిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని, సామూహిక బేరసారాలను దెబ్బతీసి, యూనియన్ల కార్యకలాపాలను అణచివేసేలా ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సంఘాలు తెలిపాయి. కార్మికుల సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక పూర్తి మద్దతు ప్రకటించాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాయి.

# 4 గేట్లు ఎత్తి కృష్ణమ్మకు జలహారతి



ప్రాంతానికి నీరు అందించాలని అధికారులకు లక్ష్యం నిర్దేశించినట్లు వెల్లడించారు. అలాగే, జులై 30 నాటికి కుప్పం, మదనపల్లెకు సాగునీరు చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. పోతిరెడ్డిపాడు, గాలేరు-నగరి, గండికోట వంటి ప్రాజెక్టులను తామే తీసుకువచ్చామని చెప్పారు.

**- అభివృద్ధిపై బ్లూప్రింట్ సిద్ధం**

గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమను పూర్తిగా విస్మరించిందని చంద్రబాబు ఆరోపించారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేసిందని అన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధికి తన వద్ద స్పష్టమైన బ్లూప్రింట్ ఉందని, పోలవరం వల్లే సీమకు నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు ప్రాంతాలను పారిశ్రామిక హబ్‌లుగా తీర్చిదిద్దుతామని, దేశంలోనే అత్యుత్తమ రోడ్ల వ్యవస్థను ఈ ప్రాంతంలో నిర్మించామని తెలిపారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలన్నదే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

# కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు కీలక వినతులు



కీలక సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు మూడు ప్రధాన వ్యవసాయ బోర్డులను ఏర్పాటు చేయాలని అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో మిర్చి బోర్డు, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డు, చిత్తూరులో మామిడి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో పాటు, విభజన చట్టంలోని హామీ మేరకు శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా, తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర నష్టాలను అచ్చెన్నాయుడు కేంద్రమంత్రికి వివరించారు. మార్కెట్‌లో ధర కిలోకు రూ. 8కి పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ. 12 నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇందుకోసం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 260 కోట్లు ఖర్చు చేస్తోందని, ఈ భారాన్ని తగ్గించేందుకు కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని అభ్యర్థించారు. అలాగే, వెనుకబడిన జిల్లాలకు మైక్రో ఇరిగేషన్ పథకం కింద రాయితీని పెంచాలని, ఉత్తరప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్ తరహాలో ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రత్యేక ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. అచ్చెన్నాయుడు చేసిన వినతులపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

ఇవాళ (మంగళవారం) ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు పవన్ కల్యాణ్. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు. మన సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

**- వైసీపీ నేతలకి మహిళలంటే ఇంత ద్వేషభావమా: మంత్రి నారా లోకేశ్**

వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని.. మంచి నడవడిక కూడా ఉండాలని సూచించారు. మహిళలపై అభ్యంతరకర మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు కనీస ఇంగితజ్ఞానం కూడా లేదని ధ్వజమెత్తారు మంత్రి నారా లోకేష్. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణమని హెచ్చరించారు. తల్లి, చెల్లిని తరిమేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు, చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదని వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం తమదని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.

## ప్రసన్న కుమార్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఫైర్ అయ్యారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని.. పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు ప్రశాంతి రెడ్డి.

జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు.

## 17వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



మన గళం,కర్నూలు పాతబస్తీ : ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారీ పరిశ్రమల మంత్రి వర్యులు టి.జి.భరత్ ఆదేశాల మేరకు మంగళవారం కర్నూలు లోని 17 వా వార్డ్ పరిధిలోని చాణక్యపురి కాలనీలో వార్డ్ కార్పొరేటర్ కైపా పద్మలతా రెడ్డి అధ్యర్వంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ షేక్ ముంతాజ్,యూనిట్ ఇంఛార్జి శేఖర్ , సునీల్, చిన్న , రమేష్, ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మలతా రెడ్డి,షేక్ ముంతాజ్ లు ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలు అందరికీ వివరించారు. అందరూ చంద్ర బాబు పాలనా చాలా బాగుంది,రాష్ట్రం అభవృద్ధి వైపు పరుగు పెడుతుంది అని సంతోషాన్ని వ్యక్తం చేసినట్లు వారు చెప్పారు.

## లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు




మనగళం, కర్నూలు క్రైం: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు. సోమవారం అర్ధరాత్రి లాడ్జిలను తనిఖీ చేశారు. లాడ్జిలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు. లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులను పోలీసులు ఆదేశించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తుల వేలి ముద్రలను సేకరించారు.

## పేదవారి గుండెచప్పుడు వైయస్సార్.





మన గళం అవుకు : పేదవారి గుండెచప్పుడు స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ కునుకుంట్ల రామన్న మంగళవారం అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా బనగానపల్లె మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు కునుకుంట్ల రామన్న ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ శ్రేణులు అందరూ వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్రలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోతారని ,సంక్షేమం విప్లవం తీసుకొచ్చిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని తండ్రి బాటలోనే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కూడా ప్రయాణిస్తున్నారని సంక్షేమం కోసం రాజశేఖర్ రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే వైయస్ జగన్ మోహన్ రెడ్డి వంద అడుగులు ముందుకు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లం సుబ్బు, మెట్టుపల్లె నర్సిరెడ్డి, కోనాపురం జగదీష్, జక్కా మధు, వలి ,రామచంద్రుడు, చౌడయ్య, కునుకుంట్ల పురుషోత్తం, పిట్ట బాష , ముక్క మల్ల పుల్లారెడ్డి, వాయునందన్ గౌడ్, నాగేష్ ,కునుకుంట్ల హరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయంతి వేడుకలు



– ప్రజల నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళి

మన గళం,కర్నూలు రూరల్: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ డిసిసి అధ్యక్షుడు, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ జి.లక్ష్మీ నరసింహ యాదవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూసాని శ్రీనివాస్ రెడ్డి లు హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులర్పించారు అనంతరం కృపానంద వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించిన మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన సంక్షేమ పాలన ఇవాళ కూడా కోట్లాది హృదయాల్లో నిలిచిపోయిందన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పావలా వడ్డీ,ఫీజు రియంబర్స్మెంటు కస్తూర్బా గాంధీ స్కూల్లో మోడల్ స్కూల్స్ బిసి సంక్షేమ హాస్టళ్లు, జలయజ్ఞం పేరుతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, 108 ,104 వంటి ప్రజల కోసం రూపొందించిన పథకాలు వేలాదిమందిని అభివృద్ధి దిశగా నడిపించాయన్నారు. ఆయన 1,400 కిలోమీటర్ల పాదయాత్ర రాజకీయ ప్రయాణం కాదు%ొ% అది ప్రజల గుండెల్లోకి వెళ్లిన నడకన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయం కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు పనిచేయాలని ,తన ఆశయం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే అన్నారు. ఈరోజు ఆయన ఆశయాలకు నిజమైన వారసురాలిగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. తన తండ్రి ఆశయాలను నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తూ, పేదల హక్కుల కోసం పోరాడుతున్న నాయకురాలు ఆమె ఒక్కరే నన్నారు. కులమతాలకు అతీతంగా, విభేదాలకు అతీతంగా, సమాజ శ్రేయస్సు కోసం సేవ చేయడం అనే విలువల బాటలో మనమంతా కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల అధ్యక్షుడు పఠాన్ అలి ఖాన్ ,కోడుమూరు నియోజకవర్గ ఇంఛార్జ్ అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు సుంకన్న, డోన్ నియోజకవర్గం ఇంఛార్జ్ మద్దిలేటి ,జిల్లా ఉపాధ్యక్షుడు జనార్ధన్, రాజశేఖర్, మండల అధ్యక్షుడు వెంకట నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఇంఛార్జ్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు



మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు నగరంలోని బి.క్యాంప్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ బీటీ.నాయుడు కాలనీలలో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి కూటమి సర్కార్ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు విశదీకరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్, నాయకులు నాగరాజు యాదవ్, సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## కనీస వేతనం అమలు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ: దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం కల్లూరు, శరీన్ నగర్, ముజఫర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు ఆశా వర్కర్లతో కలిసి సిఐటియు నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఆశాలు రాఘవేంద్రమ్మ, లక్ష్మీ, రేణుక, రజిని, మద్దమ్మ, విజయలక్ష్మి, కృష్ణవేణి, భారతి, జ్యోతి, షహనాజ్, రాణి, రాజేశ్వరి యశోదమ్మ, శ్రీదేవి, పుణ్యవతి, ఇందిరా, భూదేవి తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు సిటీ: జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ఉద్యోగ కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని .సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు మంగళవారం సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సుర్జీత్ భవన్ నుండి పూల బజార్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చిత్తారి గేరి నాలుగురాస్తాలు, చిన్న మార్కెట్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నగర్ ఆఫీస్ బేరర్స్ నాగస్వాములు, మైమూద్, ఖాజా పాషా, రామకృష్ణ, సోలమన్ రాజు, కృష్ణ, రాంబాబు, కుమార్,మద్దిలేటి, షేక్ష, ప్రకాష్, బజారి, అయ్యన్న, నాగరాజు, విశ్వాసం, మద్దిలేటి, రాజేంద్రబాబు, చాంద్, రఘు, నాగరాజు ఫైరోజ్,ఈశ్వర్, బజారి తదితరులు పాల్గొన్నారు.

## 13న భవన నిర్మాణ కార్మిక సంఘం నగర మహాసభ

మనగళం, కర్నూలు సిటీ: కర్నూల్ నగరంలోని శరీంనగర్ మట్టి పని అడ్డా మేస్త్రీల జనరల్ బాడీ సమావేశం కల్లూరు సూర్యనారాయణ భవన్లో నిర్వహించారు. సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నగర నాయకులు జి ఏసు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి ఆర్ నరసింహులు, నగర అధ్యక్షులు కే సుధాకరప్పకార్మికులను ఉద్దేశించిమాట్లాడారు. జులై 13న ఆదివారం ఉదయం 10 గంటలకు కర్నూలు కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న కార్మిక కర్షక భవన్ నందు నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం నగర మహాసభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం శేరీన్ నగర్ మట్టి పని అడ్డామేస్త్రీల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్.జె ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షులుగా శాంతమ్మ, కార్యదర్శిగా కే దాసు, సహాయ కార్యదర్శి వెంకట్రాముడు, కోశాధికారి రామాంజనేయులుతోపాటు 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.

## జన నేత వైఎస్ రాజశేఖర రెడ్డి



మనగళం, కర్నూలు టౌన్: జనహృదయనేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ, మాజీ డిసిసి అధ్యక్షుడు, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు . డీసీసీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అదేవిధంగా స్టేట్ బ్యాంకు సర్కిల్లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి సేవలను ఈసందర్భంగా సుధాకర్బాబు గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాద్రీ బాషా, కో ఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్ టియుసి యన్ సుంకన్న, సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు కే వెంకట రెడ్డి, బివి సుబ్రహ్మణ్యం, జి వెంకట స్వామి, డబ్ల్యు సత్యరాజు, షేక్ మాలిక్ బాషా, అబ్దుల్ హై, రంగస్వామి, కేశవరెడ్డి, ఐఎన్టియుసి కిషోర్, జేమ్స్, ఆనందం మొదలగు వారు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం





మనగలం: నంద్యాల/శ్రీశైలం, జూలై, 08 : నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనం, శ్రీశైలం ప్రాజెక్టు వద్ద కృష్ణ జలాలకు జలహారతి, నీటి సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గుంటూరు నుండి హెలికాప్టర్ లో బయలుదేరి శ్రీశైలంలో ఏర్పాటు చేసిన సుండిపెంట హెలిప్యాడ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి మ.12:05 గం.లకు చేరుకున్నారు. సుండిపెంట హెలిప్యాడ్ లో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, డిఐజి ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ తదితర పార్టీ నాయకులు తదితరులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శన నిమిత్తం మ.12:40గం.లకు ఆలయం వద్దకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు





మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (07.07.2025) శ్రీ సీతారామాంజనేయ భజన మండలి, కడప వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్ధన, లింగాష్టకం, శ్రీశైల సింహద్వారంలో, ఓం నమ:శివాయా, త్రిభువన పావనా దర్శనమివ్వవా, శివునిమెడలో నాగరాజా మొదలైన పలు భక్తిగీతాలను, భజన కీర్తనలను ప్రతాప్, సాంబశివ, శశికళ, మాధవీలత, భారతి, భాగ్యలక్ష్మి తదితరులు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమంలో తబలా సహకారాన్ని కె. హనుమంత్, హార్మోనియం సహకారాన్ని యం. రాముడు అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## బీఎల్ఓలకు శిక్షణ

మనగళం, కర్నూలు సిటీ: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం కల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జేసీ బి.నవ్య అస్సెస్మెంట్ పరీక్ష నిర్వహించి బీఎల్ఓలకు సర్టిఫికెట్లు మంజూరు చేశారు. ఈ నెల12 వరకు శిక్షణ ఉంటుందని, బీఎల్ఓలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమము లో కల్లూరు తహసీల్దార్ కే ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ విష్ణు ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు

మన గళం కోడుమూరు: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అని కోడుమూరు జెడ్పిటిసి రఘునాథరెడ్డి వైయస్సార్సీపి మండల కన్వీనర్ రమేష్ నాయుడులు అన్నారు డాక్టర్ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించి,దేశం గర్వించదగ్గ నాయకుడిగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని స్థానిక గుజరాతి శంకరప్ప కాంప్లెక్స్ నందు జిల్లా వైసిపి సాంస్కృతిక విభాగం నాయకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు.ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు భారీ కేకును కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి,పేదప్రజలకు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు నిరుపేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే ముఖ్యమంత్రులందరికి డాక్టర్ వైయస్సార్ ఆదర్శంగా నిలిచారని వారు వైయస్సార్ సేవలను కొనియాడారు తండ్రి బాటలోనే తనయుడు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పేద ప్రజలకు విద్యా, వైద్యం,వ్యవసాయ రంగాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి సుపరిపాలన అందించారన్నారు సంక్షేమ పథకాల ఫలాలను



నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధికి కృషి చేశాడన్నారు ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి రియల్ అడ్వైజర్ లీగల్ అడ్వైజర్ ప్రభాకర్ కిష్టాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఉప సర్పంచ్ మాధులు ,రవికుమార్ రెడ్డి, వైయస్సార్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్కూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని వర్కూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ తో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది అనూష మరియు ప్రకాష్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగినది గ్రామంలో పత్తి పంట మరియు కంది ,పంట మరియు ఉల్లి ,సద్ద ,ఎక్కువగా సాగు చేయడం జరిగినది. పత్తిలో జీడ ఎక్కువగా కనిపిస్తున్నదని రైతులు తెలపడం అయినది . జీడ ఉధృతి తగ్గించడం కోసం వేప కషాయాన్ని వేప నూనెను స్ప్రే చేయవలసిందిగా రైతులకి ఈ సందర్భంగా తెలియజేశారు వేప నూనె తో పాటు అస్సిపేట్ మందును కలుపుకొని పిచికారి చేసుకున్న ఎడల జీడిని కంట్రోల్ చేయవచ్చు అని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు




# హౌసింగ్ బోర్డ్ లో తొలి అడుగు

మనగళం, అనంతపురం సిటీ: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు పట్టణంలోని 24వ వార్డు హౌసింగ్ బోర్డ్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్, పరిశీలకులు లక్ష్మి నారాయణతో కలిసి పర్యటించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు పార్టీ సంస్థాగత ఎన్నికలపై ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. నాయకులకు సూచనలు చేశారు.



# పేదల పెన్నిధి వైయస్ఆర్

మనగళం, ఓర్వకల్లు : మండల కేంద్రం ఓర్వకల్లులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 76వ జయంతి సందర్భంగా మహానేత విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు



అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి వైయస్ రాజశేఖర రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. పేదల పెన్నిధి వైయస్ రాజశేఖర రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఓర్వకల్లు జడ్పీటీసీ రంగనాథ్ గౌడ్, మీదివేముల ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ తిప్పన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి ఉస్మాన్ బాషా, ఎం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కృపయా,శంకర్ రెడ్డి, వెంగన్న, తిరుపాల్, హరినాథ్ రెడ్డి, శివకృష్ణారెడ్డి, అనిల్,శాలు బాషా, కృష్ణ, అల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

మన గళం కోడుమూరు: సైబర్ నేరాలు, మారకద్రవ్యాలపై కోడుమూరు మోడల్ స్కూల్, కళాశాల నందు ఎస్.ఐ డి. వై. స్వామి ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆయన వివరించారు. ఈ దశలో మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. యు టీజింగ్ చట్టాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై రిపోర్టు కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను సంప్రదించాలన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు పట్ల భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించారు



# “బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ”

మనగళం, నందికొట్కూరు: నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన,నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి దార సుధీర్ ఆధ్వర్యంలో చాముండి ఫంక్షన్ హాల్ నందు “బాబు షూరిటీ ు మోసం గ్యారంటీ” నందికొట్కూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముందుగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా “మెగా రక్తదాన శిబిరాన్ని” ప్రారంభించారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే... చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయన్నారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి గారు, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యూరియాను అధిక రేట్ కు విక్రయిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్

- ఆర్ బి కే లకు వచ్చిన యూరియాను ప్రైవేట్ షాపుల్లో నిల్వ
- యూరియా తో పాటు మరొకటి కొంటేనే యూరియా






మన గళం : ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా లో యూరియా కొరత ఏర్పడింది. ఈ కొరతను ఆసరాగా చేసుకొని కొందరు ఫర్టిలైజర్స్ వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయిస్తూ




లాభం పొందుతున్నారు. రాజకీయ అండదండలు ఉన్న కొందరు నాయకులు రైతు భరోసా కేంద్రాలకు ప్రభుత్వం అధిక రేట్లకు విక్రయిస్తు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య రైతు భరోసా కేంద్రాలకు వచ్చిన యూరియా బ్యాగులను అక్రమంగా పెద్ద మర్రివీడు గ్రామంలోనీ తన సొంత ఫర్టిలైజర్ షాప్ మల్లికార్జున ట్రేడర్స్ లో 280 బస్తాల యూరియా నిల్వ ఉంచారు. మరో వంద బస్తాలు మరో ప్రైవేటు వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచి ఈరోజు ఉదయం ఒక్కో యూరియా బస్తా 400 రూపాయలకు విక్రయించారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య ప్రభుత్వానికి, ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డికి చెడ్డపేరు వచ్చే పనులు చేయడం సరికాదని వెంటనే ఇలాంటి వ్యక్తిని మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి నుండి తొలగించాలని టిఎన్ఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు.

# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (07.07.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాచి అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ,





ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి.

అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. కాగా మొక్కలు నాటే కార్యక్రమములో భాగంగా ఈరోజు (07.07.2025) ఘంటామఠంలో దేవతా మొక్కలు నాటబడ్డాయి. కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివసరావు బిల్వం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ఇప్పటికే రూపొందించబడిన ప్రణాళికలను అనుసరించి ఈ వర్షాకాలం ముగిసేలోగా క్షేత్రపరిధిలో పలుచోట్ల 3000 మొక్కలను నాటాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు కూడా తగు చర్యలు చేపట్టాలన్నారు.

## వింటేజ్ కాఫీ రూ.215 కోట్ల సమీకరణ

మన గళం : ప్రిఫరెన్షియల్ పద్ధతిలో ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ వారంట్ల జారీ ద్వారా రూ.215.76 కోట్ల సమీకరణకు బోర్డు సభ్యుల నుంచి ఆమోదం లభించిందని హైదరాబాద్‌కు చెందిన వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ (వీసీబీఎల్) సోమవారం వెల్లడించింది. అయితే, ఈ ఇష్యూకు షేర్‌హోల్డర్లతో పాటు ఇతర అనుమతులు ఇంకా రావాల్సి ఉందని కంపెనీ స్పష్టం చేసింది. ఈ ఇష్యూ ద్వారా సమీకరించనున్న నిధులను 5,000 ఎంటీపీఏ సామర్థ్యంతో ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగించనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ప్రీమియం కాఫీ విభాగంలో మెరుగైన మార్కెట్ వాటాను దక్కించుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొంది. కాగా, కంపెనీకి చెందిన స్ప్రే డ్రైడ్ అండ్ అగ్లోమెరాటెడ్ కాఫీ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతమున్న 6,500 ఎంటీపీఏ నుంచి 2026 మార్చి చివరికల్లా 11,000 ఎంటీపీఏకు పెరగవచ్చని వీసీబీఎల్ అంచనా వేస్తోంది.



## మార్కెట్లోకి టాటా ఏస్ ప్రో

మన గళం : టాటా మోటార్స్ మార్కెట్లోకి సరికొత్త తేలికపాటి వాణిజ్య వాహనం (ఎల్‌సీవీ) టాటా ఏస్ ప్రో తీసుకువచ్చింది. సోమవారం నాడిక్కడ జరిగిన కార్యక్రమంలో కంపెనీ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ పినాకీ హల్దార్ ఈ చిన్న కార్గో ట్రక్‌ను విడుదల చేశారు. ఈ ఎల్‌సీవీ ప్రారంభ ధర రూ.3.99 లక్షలు. పెట్రోల్, బై-ఫ్యూయల్ (సీఎన్‌జీ ప్లస్ పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో ఇది అందుబాటులో ఉంటుందని హల్దార్ తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల వ్యాపార అవసరాలకు తగ్గట్టుగా ఆధునిక ఫీచర్లతో ఈ వాహనాలను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. 2005లో టాటా ఏస్‌ను కంపెనీ మార్కెట్లోకి తీసుకువచ్చినప్పటి నుంచి వినియోగదారుల నుంచి మంచి స్పందన లభిస్తూ వస్తోందన్నారు.

## ఆద్యంతం లాభనష్టాల మధ్య భారత స్టాక్ మార్కెట్ సూచీలు

మన గళం : భారత స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం పరిమిత శ్రేణిలోనే కదలాడినప్పటికీ, ఆద్యంతం లాభనష్టాల మధ్య ఊగిసలాటలకు లోనయ్యాయి. సెన్సెక్స్ చివరికి 9.61 పాయింట్ల అతి స్వల్ప లాభంతో 83,442.50 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఏమార్పు లేకుండా 25,461.30 వద్ద ముగిసింది. భారత ఎగుమతులపై అమెరికా ప్రకటించిన అదనపు సుంకాలు ఈ నెల 9 నుంచి అమలులోకి రానున్నాయి. పైగా, అమెరికా-భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాకపోవడంతో మార్కెట్ మదుపరులు కొత్త పెట్టుబడుల విషయంలో వేచి చూసే ధోరణిని కనబరిచారు. ఆసియా మార్కెట్లో బలహీన ట్రెండ్, విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు మళ్లీ తరలిపోతుండటం వంటి అంశాలూ మన సూచీలపై ఒత్తిడి పెంచాయని ఈక్విటీ విశ్లేషకులు పేర్కొన్నారు. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 12 మాత్రమే రాణించాయి.





## జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం

## బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు నిర్వహణ సేవలు

మన గళం : జీఎంఆర్ ఏరో టెక్నిక్‌తో ఆకాశ ఎయిర్ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఆకాశ ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు బేస్ మెయింటెనెన్స్ సేవలను అందించనున్నట్లు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాలింగ్ (ఎంఆర్‌ఓ) సేవల సంస్థ జీఎంఆర్ ఏరో టెక్నిక్ వెల్లడించింది. మూడేళ్ల పాటు ఈ సేవలందించేందుకు గాను ఆకాశ ఎయిర్‌తో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు జీఎంఆర్ ఏరో టెక్నిక్ తెలిపింది. హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరోస్పేస్ అండ్ ఇండస్ట్రియల్ పార్క్‌లో ఉన్న తమ అత్యాధునిక ఎంఆర్‌ఓ కేంద్రంలో ఈ సేవలను అందించనున్నట్టు జీఎంఆర్ తెలిపింది. దేశంలోని ప్రముఖ విమానయాన సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా పెరుగుతున్న తమ స్థానానికి ఇది దర్పణమని జీఎంఆర్ ఏరోటెక్నిక్ ప్రెసిడెంట్ అశోక్ గోపీనాథ్ అన్నారు. తమ సాంకేతిక పరిజ్ఞానం, నిర్వహణా సామర్థ్యం, కస్టమర్ ప్రధాన వైఖరికి ఇది ఒక పరీక్ష అని పేర్కొన్నారు. విమానాల భద్రత, విశ్వసనీయతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని, జీఎంఆర్ ఏరోటెక్నిక్‌తో తమ భాగస్వామ్యం దీన్ని మరింత సుస్థిరం చేస్తుందని ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీస్ బెల్సన్ కోటిన్హో అన్నారు. 2022లో ప్రారంభమైన ఆకాశ ఎయిర్ ప్రస్తుతం 23 దేశీయ, 5 అంతర్జాతీయ గమ్యాలకు సర్వీసులు నడుపుతోంది. లీప్-1బీ ఇంజన్లతో కూడిన 226 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలకు ఆర్డర్లు జారీ చేసింది.




## సరైన నిద్ర లేదా? మీరు డేంజర్‌లో ఉన్నట్టే..




మన గళం : ప్రస్తుతం చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నారు. నైట్ డ్యూటీలు, రాత్రి ఫోన్ లు, పార్టీలు అంటూ నిద్ర పోకుండా మెలుకువతో ఉంటున్నారు. దీని వల్ల తర్వాత కూడా నిద్ర పట్టడం లేదు. అయితే నిద్ర లేకపోవడం వల్ల, నిద్రలేమి సమస్య సులభంగా వస్తుంది. దీని వల్ల గుండె సమస్య కూడా వస్తుంది. అంతేకాదు మానసిక, శారీరక సమస్యలు.. సహా పలు తీవ్ర వ్యాధులకు కారణం కూడా అవుతుంది. వాస్తవానికి ఆరోగ్యంగా ఉండాలంటే.. 7 నుంచి 8 గంటలపాటు నిద్రపోవాలి.. మరి మీకు సరైనా నిద్ర లేకపోతే ఎలాంటి ప్రమాదాలు, వ్యాధులు వస్తాయో తెలుసుకోండి. ఎవరైనా 8 గంటలు నిద్రపోకపోతే, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరగడం ప్రారంభమవుతుంది అంటున్నారు నిపుణులు. దీంతో గుండెపై ఒత్తిడి పెరుగుతుందట. తద్వారా రక్తపోటు పెరిగి.. ఇది గుండె జబ్బులకు దారి తీస్తుంది. అంటే గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల వాపు, ఒత్తిడిని పెంచే హార్మోన్లు శరీరంలో పెరుగుతాయి అంటున్నారు నిపుణులు. ఈ వాపు ధమనికి హాని కలిగిస్తుందట. దీని వల్ల కూడా గుండె జబ్బులు పెరుగుతాయట. నిద్ర లేకపోవడం వల్ల, గుండె కొట్టుకోవడం సక్రమంగా ఉండదని.. చప్పుడులో మార్పు సంభవించే ప్రమాదం ఉంది అంటున్నారు నిపుణులు. దీనిని అరిథ్మియా అని పిలుస్తారట. ఇది గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని.. అందుకే రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి అని సలహా ఇస్తున్నారు వైద్యులు. రాత్రి పూట మెలుకువగా ఉంటే తినడం కూడా బాగా అలవాటు అవుతుంది. దీని వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. ఇలా జరగడం వల్ల తినడం, ఆ తర్వాత ఉచితంగా ఊబకాయం రావడం వంటి సమస్యలు వస్తుంటాయి. గుండె జబ్బులకు ప్రధాన కారణం అధిక బరువు.. కావున జీవనశైలిలో మార్పు చేసుకుంటే ఈ గుండె జబ్బులు కూడా తక్కువ అవుతాయి.

## ఆపిల్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్త..



మన గళం : ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు ఒక ఆపిల్ తినాలి అంటారు నిపుణులు. దీనిలో చాలా పోషకాలు ఉంటాయి. కొందరు ఏకంగా వీటిని బ్రేక్‌ఫాస్ట్‌లో తింటారు. ఆపిల్స్ లో ఎక్కువగా ఫైబర్, విటమిన్స్ ఉంటాయి. ఇవి శరీరాన్ని ఎన్నో సమస్యల నుంచి కాపాడుతుంటాయి. అంతేకాదు రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కానీ ఆపిల్స్ కదా అని ఏవి పడితే అవి తినకూడదు. చూసి మంచివి తీసుకోవాలి. సరైనవి తింటేనే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇంతకీ మంచి వాటిని ఎలా గుర్తించాలో తెలుసా? ఓ సారి చూసేయండి..రుచికరమైన ఆపిల్స్ తినాలి అనిపిస్తే కొనేటప్పుడు అవి చిన్న పరిమాణంలో, సాధారణ బరువు ఉండేలా చూడండి. ఎందుకంటే, పెద్దగా ఉండే యాపిల్స్ త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది. అదే విధంగా, ఎక్కువగా బరువుగా ఉండే ఆపిల్స్ కూడా మంచివి కాదంటారు నిపుణులు.ఆపిల్స్ సాధారణంగా ఎరుపు, లేత పసుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తుంటాయి. చాలా మంది రెడ్ కలర్ ఆపిల్స్‌కి అట్రాక్ట్ అవుతుంటారు. కానీ, లేత ఎరుపు, ఆకపచ్చ, మిక్స్ కలర్ ఆపిల్స్ రెడ్ కలర్ ఆపిల్స్ కంటే తియ్యగా, రుచిగా ఉంటాయి కాబట్టి వీటికే ఎక్కువ ఓటు వేస్తారు. ఆకుపచ్చ ఆపిల్స్ పచ్చిగా ఉండటమే కాదు కాస్తా పుల్లగా కూడా ఉంటాయి. పసుపు రంగులో ఉండే ఆపిల్స్ తియ్యగా ఉంటాయి. జ్యూస్ కు కూడా ఇవి బాగుంటాయి. వాసన చూడటం వల్ల కూడా ఆపిల్స్ బాగున్నాయో లేదో తెలుసుకోవచ్చు. స్వీట్ ఆపిల్ అయితే మంచి వాసన వస్తుంది అంటారు నిపుణులు. వాసన సరిగా రాకపోతే వాటిని తీసుకోకూడదు. అయితే, కొన్ని సందర్భాల్లో యాపిల్ వాసన చూసి రుచిని గెస్ చేయడం కూడా కష్టం కావచ్చు. ఓ పండు బాగుందా లేదా అనేది వాటిని చూసి తీసుకోవడంలో కొందరు ఎక్స్ పర్ట్ లు ఉంటారు. వాటిని తాకినప్పుడు గీతలు, చారలు కనిపిస్తుంటాయి. అదే విధంగా కనిపించని మచ్చలు కూడా వాటిని తాకినప్పుడు తెలుస్తుంటాయి. కాబట్టి అలాంటి వాటిని కొనొద్దు.

## చెప్పులు లేకుండా నడవడమే ట్రెండ్..



మన గళం : పాటల విషయంలో, వస్తువుల విషయంలో, ఫుడ్ విషయంలో ఇలా చాలా విషయాల్లో కూడా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటారు. ప్రస్తుతం ఎక్కడికి వెళ్లాలి అన్నా సరే ఇంటికి ఒక బైక్, లేదా కార్ వంటివి ఉన్నాయి. ఇక రోడ్డు మీద బస్ లు, రైల్వే ట్రాక్ లు, విమానాలు చాలా ఉన్నాయి. పైసామే పరమాత్మ అన్నట్టుగా డబ్బులను బట్టి లగ్జరీగా ఉండవచ్చు. కానీ పూర్వం మన భారత దేశంలో ఎవరు ఎక్కడికి వెళ్ళలనుకున్నా కాళ్లతో నడుస్తూనే వెళ్లేవారు. మరి నడవడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలుసా? రాను రాను నడక పూర్తిగా తగ్గిపోయింది. కేవలం వాకింగ్, జాగింగ్ చేసేవారు మాత్రం పెరిగిపోతున్నారు.అయితే వీటికోసం కూడా ఎన్నోరకాల చెప్పులు, షూస్ అందుబాటులోకి వచ్చాయి.అవసరానికి అనుగుణంగా చెప్పులు, షూలు వచ్చాక డబ్బులు పెట్టి అందమైనవి కూడా కొంటున్నారు. ఇదిలా ఉంటే కాలి నడక ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో ట్రెండ్ గా మారింది. ఒక వ్రతం లాగా దీన్ని పాటిస్తున్నారు అంటే నమ్ముతారా?. కొందరు మార్నింగ్ వాక్ కోసం కాలి నడకని ఎంచుకుంటే.. మరికొందరు చెప్పులు లేకుండా నడవాలి అని కోరుకుంటున్నారు. మన దగ్గర ఇప్పటికే ఇలా చాలా మంది అలవాటు చేసుకున్నారు. ఆరోగ్యం కోసం చాలా మంది పాత పద్దతులనే వాడుతున్నారు. ఇందులో భాగంగా చెప్పులు లేకుండా భూమి స్పర్శను పొందడం అనేది మెల్లిమెల్లిగా మన దేశంలో చాలా మంది అలవాటు చేసుకుంటున్నారు. సామాన్య ప్రజలు మాత్రమే కాదు ప్రముఖులు కూడా ఇదే పని చేస్తున్నారు. ఇప్పుడు కొంతమంది సెలబ్రిటీలు పాదాలతో నడవడం గమనిస్తే ఈ విషయం చాలా అర్థం అవుతుంది. ఇలా ఎవరు ఎక్కడ చెప్పులు లేకుండా నడిచినా వాటి ఉపయోగాలు మాత్రం చాలా ఉన్నాయి అంటున్నారు నిపుణులు. ప్రకృతి స్పర్శను అనుభవించాలి అంటే నేలను తాకాలట. నేల తగిలేలా కాలు కింద పెట్టి భూమికి ఉన్న రకరకాల స్వభావాలు తాకుతూ ఉంటే ప్రకృతితో ఒక బంధం ఏర్పడుతుంది అంటారు ప్రకృతి ప్రియులు. కాలి నడక వల్ల భూమిలోని నెగిటివ్ ఎనర్జీ శరీరంలోకి ప్రవేశిస్తాయి. మన నిత్యం వాడే ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల శరీరంలో పేర్కొన్న అయాన్లను ఇవి బ్యాలెన్స్ చేస్తాయి అంటున్నారు నిపుణులు. ఇలా బ్యాలెన్స్ అవడం వల్ల శరీరంలో ఉన్న వాపులు తగ్గుతాయట. ఇలా జరగడం వల్ల నిద్ర కూడా బాగా పడుతుందట. చెప్పులు లేకుండా నడవడం వల్ల పాదాలలో ఉండే నరాలు క్రమబద్ధంగా తాకిడికి గురై దానివల్ల ఒత్తిడి దూరమయ్యే ఛాన్స్ కూడా ఉందట. శరీరం పూర్తిగా సేద తీరిన భావన కలుగుతుంది.ఇలా నడవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుందని చాలా అధ్యయనాలు చెబుతున్నాయి. పాదంపై ఒత్తిడి పెంచడం వల్ల రక్తప్రసరణలో చురుకుతనం వస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యం కూడా పదిలంగా ఉంటుంది.

## వేడి పాలు తాగుతున్నారా?

మన గళం : పాలు అంటే ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. చాలా మంది ఉదయం లేవగానే పాలు తాగుతుంటారు. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి కూడా. పాలు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.ముఖ్యంగా పాలు తాగడం వల్ల ఎముకలకు బలం అంటారు నిపుణులు. ఇందులో ఉండే కాల్షియమే దీనికి ప్రధాన కారణం. అయితే వేసవిలో పాలు తాగితే వేడి అంటారు కొందరు. అందుకే వేసవి లో పాలు తాగడమే మానేస్తుంటారు. ఇంతకీ ఎండాకాలంలో పాలు తాగవచ్చా లేదా? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. పాల వల్ల అసిడిటీ కలుగుతుందట. అందుకే ఖాళీ కడుపున పాలు తాగవద్దు అంటారు నిపుణులు. ఖాళీ కడుపుతో పాలు తాగాలి అనుకుంటే ఖచ్చితంగా దానితో ఏదైనా నట్స్ తినండి. దీని వల్ల మీ కండరాలను బలంగా మారుతాయి. ఇక వేసవిలో, చల్లని పాలు తాగడం అలవాటు చేసుకోండి. ఎందుకంటే వేడి పాలు తాగడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. అందుకే వేసవిలో వేడి పాలకు బదులుగా చల్లని పాలు అలవాటు చేసుకోవాలి. దీని వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఇక చలికాలంలో గోరువెచ్చని పాలు తాగవచ్చు.ఇక చాలా మంది వ్యాయామం, వర్కౌట్లు చేసిన తర్వాత లేదంటే ముందు పాలు తాగుతుంటారు. ఇలా చేయవద్దు అంటున్నారు నిపుణులు. అలా కాకుండా వ్యాయామం పూర్తైన అరగంట తర్వాత మాత్రమే పాలు తాగాలట. దీంతో శరీరానికి పోషకాలు అందుతాయి. జలుబు లేదా ఫ్లూ వంటి సమస్యలు ఉంటే చల్లని పాలు తాగకుండా గోరువెచ్చని, వేడి పాలు తాగాలి. దీంతో మీరు గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందుతారు. కొందరికి పడుకునే ముందు పాలు తాగే అలవాటు ఉంటుంది. అయితే చలికాలంలో మాత్రం గోరువెచ్చిన పాలనే తాగాలి. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో సహాయం చేస్తుంది. చలి నుండి రక్షిస్తుంది. వేడి పాలు జీర్ణ సమస్యలు, కడుపు నొప్పి, గ్యాస్ నుంచి దూరంగా ఉంచుతాయి. నిద్రలేమి ఉంటే, రాత్రిపూట గోరువెచ్చని పాలు తీసుకోవడం వల్ల నిద్ర వస్తుందట. పాలలో ఉండే అమినో యాసిడ్లు సెరోటోనిన్ , మెలటోనిన్‌లను నియంత్రించి నిద్ర పోయేలా చేస్తాయి పాలు.



# ఒకేలా 'కుబేర'- 'స్క్విడ్ గేమ్'..!

మన గళం : గత నెలలో థియేటర్లలో విడుదలై పెద్ద విజయం సాధించిన చిత్రం 'కుబేర'. శేఖర్ కమ్ముల తన రెగ్యులర్ శైలికి భిన్నంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందారు. ధనుష్, నాగార్జున, రష్మిక వంటి ప్రముఖ నటుల నటనకు మంచి ప్రశంసలు లభించడంతో పాటు ఈ చిత్రం టాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాసర్స్ లో ఒకటిగా నిలిచింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టించిన 'స్క్విడ్ గేమ్' వెబ్ సిరీస్ మాదిరిగానే ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. రెండు కథలలో ఒకే తరహా సంఘటనలు ఉండడంతో ఆడియన్స్ అవాక్కవుతున్నారు.

'కుబేర' కథ చూస్తే.. : 'కుబేర' సినిమా కథలో, బిచ్చగాడు (హీరో) అనుకోకుండా బిజినెస్ మైండ్ గేమ్ లోకి ప్రవేశిస్తాడు. అతను, తన తోటి వాళ్లతో కలిసి గేమ్‌లో పాల్గొంటాడు. అయితే, ఆ గేమ్‌లో గెలవడానికి అతని జీవితం చాలా ప్రమాదాల్లో పడుతుంది. ఆ గేమ్‌లో అతను బతకగానే బాబుతో వచ్చిన యువతిని రక్షించాలనుకుంటాడు, కానీ ఆమె గర్భవతిగా ఉండటంతో, ఈ ప్రయాణంలో ఆమె మృతి చెందుతుంది. ఆమె మరణం తర్వాత, ఆ బాబుతో జీవితాన్ని కొనసాగించాలనుకుంటాడు. చివరకు, అతనే కుబేర అవుతాడు.

'స్క్విడ్ గేమ్' కథ చూస్తే.. : ఇందులో పేద పిల్లలతో పాటు మరికొంత మంది మిలియన్ల డాలర్లు గెలిచే గేమ్‌లో పాల్గొంటారు. గేమ్‌లో గెలిచిన వారు మాత్రమే బతుకుతారు, ఓడిన వారు చనిపోతారు. కథలో హీరో మొదట తన మిత్రులను రక్షించాలని, గేమ్ నుండి తప్పించుకోవాలని ప్రయత్నిస్తాడు, కానీ ఆ ప్రయత్నాలు విఫలమవుతాయి. చివరకు, ఒక గర్భవతి యువతి, ఇబ్బందులు తట్టుకుంటూ, తన బిడ్డను మళ్లీ తీసుకుని జీవిస్తుంది. ఈ సీన్ కూడా 'కుబేర' సినిమాతో చాలా దగ్గరగా అనిపిస్తుంది. రెండు కథలలోనూ, ప్రధాన పాత్రధారులు గేమ్‌లో పాల్గొంటారు, ఇది వారి జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది. రెండు కథలలోనూ, గర్భవతిగా ఉన్న యువతి కథలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ యువతికి 'కుబేర' లో మరణం ఎదురవుతుంది, 'స్క్విడ్ గేమ్' లో కూడా అదే విధంగా చివరికి తాను మరణిస్తుంది, కానీ ఆమె బిడ్డలు కథలో కీలక పాత్ర పోషిస్తారు. ఈ రెండు కథల చివర్లో, బిడ్డ కథకు ఎంతో కీలకంగా మారుతుంది. శేఖర్ కమ్ముల ఈ స్టోరీపై గత మూడేండ్ల నుండి వర్క్ చేయగా, స్క్విడ్ గేమ్ కూడా ఇంచుమించు అదే సమయంలో మొదలైంది.



# మళ్లీ టీవీ షోలోకి మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ..!



మన గళం : న్యూఢిల్లీ: మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ.. మళ్లీ టీవీ షోల్లో నటిస్తోంది. రాజకీయాల్లోకి రాకముందు .. క్యోంకి సాస్ బీ కబీ బహు తి .. టీవీ సీరియల్‌లో స్మృతి నటించేది. అయితే ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆమె ఆ షోకు బ్రేక్ వేసింది. ఇప్పుడు మళ్లీ క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటిస్తోంది. దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. ఏడేళ్ల పాటు వరుసగా ఆ సీరియల్ నెంబర్ వన్ స్పాట్‌లో ఉన్నది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ నటిస్తోంది. ఫస్ట్ లుక్ డ్రెస్సులో.. స్మృతి మెరూన్ రంగు చీరలో ఉన్నది. జరీ పట్టు బోర్డర్ ఉన్న చీరను ఆమె ధరించింది. చాలా పెద్ద సైజులో ఉన్న ఎరుపు రంగ బొట్టు పెట్టుకున్నది. బంగారు ఆభరణంతో పాటు బ్లాక్ బీమ్ మంగళసూత్రాన్ని ఆమె ధరించింది. వీ ద వుమెన్ షోలో బర్కా దత్త, కరణ్ జోహార్ తో మాట్లాడుతూ తన పాత్ర గురించి ఆమె తెలిపారు. క్యోంకి సాస్ బీ కబీ బహు తీ షోలో నటించాలన్న ఒప్పందం ఉందని, 2014లో మళ్లీ ఆ సిరీయల్ చేయాలన్న ఒప్పందం ఉంది అని, కానీ పార్లమెంట్‌కు ఎన్నిక కావడం వల్ల టీవీ షో ఒప్పందాన్ని బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయాలని పీఎంవో ఆఫీసు నుంచి కాల్ రాగానే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు ఆమె వెల్లడించారు. టీవీ, సినిమాల్లో నటించడం కన్నా.. దేశానికి సేవ చేయడం గొప్ప విషయం అవుతుందని రిషి కపూర్ చెప్పిన మాటల్ని ఆమె గుర్తు చేశారు.

# ఎస్‌జె సూర్య ఈ సినిమాకి ఏఆర్ రెహమాన్ సంగీతం

మన గళం : దర్శకత్వానికి పది సంవత్సరాలు దూరంగా ఉన్న సూర్య కిల్లర్ సినిమాతో తిరిగి కెప్టన్ చైర్ లో కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. శ్రీ గౌకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రవీణ్, బైజు గోపాలన్ నిర్మాతలు. ఈ సినిమాకు అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె. సూర్యా – ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాలకు కలిసి పనిచేశారు. 'కిల్లర్' సినిమాని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇండియా అంతటా ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వాలనే లక్ష్యంతో ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. మిగతా క్యాస్ట్, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.




# ప్రతిభ గల నటి ఐశ్వర్య రాజేష్..!




మన గళం : తెరపై తన ప్రవర్తనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసే ప్రతిభ గల నటి ఐశ్వర్య రాజేష్. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో ఆమెతో పాటు మీనాక్షి చౌదరి నటించింది. ఆమె అద్భుతమైన అందగత్తె అయినా.. స్క్రీన్ ప్రెజన్స్ విషయంలో ఐశ్వర్య ఆమెకు ఏ మాత్రం తగ్గలేదన్నది నిజం. కెమెరా ముందు ఆమె యాటిట్యూడ్ అలా ఉంటుంది. రీసెంట్‌గా తానా మహాసభల్లో తను పాత్రల్ని సెలక్ట్ చేసుకునే విధానం గురించి మాట్లాడింది ఐశ్వర్య రాజేష్. 'నలుగురు పిల్లలకు తల్లిగా నటించేంత పెద్ద వయసు నాది కాదు. కానీ అలాంటి పాత్ర లభిస్తే మాత్రం వెనకడుగు వేయను. నటి అన్న తర్వాత పాత్రలో ఒదిగిపోవడం ముఖ్యం. అది ఎలాంటి పాత్రయినా సరే. దానికి వయసుతో నిమిత్తం లేదు. నేను చాలా సినిమాల్లో తల్లిగా నటించాను. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం'లో కూడా నేను బిడ్డల తల్లినే. ఆ సినిమాకు సీక్వెల్ చేస్తే.. నీకు ఆరుగురు పిల్లలుంటారని డైరెక్టర్ అనిల్ రావిపూడి చెప్పారు. అయినా సరే.. నేనేం వెనుకాడను. అరుగురు పిల్లల తల్లిగా నటిస్తా.' అంటూ చెప్పుకొచ్చారు ఐశ్వర్య రాజేష్.

# ఆ రోజు కోసం నిరీక్షణ : రష్మిక మందన్న






మన గళం : కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం కాస్త ఇబ్బందిగా ఉందని, ఈ విషయంలో చాలా కష్టపడుతున్నానని చెప్పింది కన్నడ సోయగం రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామకు చేతినిండా సినిమాలున్నాయి. కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం కాస్త ఇబ్బందిగా ఉందని, ఈ విషయంలో చాలా కష్టపడుతున్నానని చెప్పింది కన్నడ సోయగం రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామకు చేతినిండా సినిమాలున్నాయి. అవన్నీ భారీ చిత్రాలే కావడంతో కుటుంబ జీవితానికి ఏమాత్రం సమయం చిక్కడం లేదట. ముఖ్యంగా తన చెల్లితో కాలక్షేపం చేయడానికి వీలులేకుండా పోయిందని బాధపడిపోతున్నదీ భామ. సెలవు రోజుల్ని మీరు ఎలా గడుపుతారు? అనే ప్రశ్నకు రష్మిక మందన్న బదులిచ్చింది. 'చెల్లి నాకంటే 16 ఏళ్లు చిన్నది. గత ఎనిమిదేళ్లుగా కెరీర్‌లో బిజీగా ఉండటం వల్ల తనతో ఎక్కువ సమయం గడపలేకపోతున్నా. గత సంవత్సరకాలంగా మా ఇంటికే వెళ్లలేదు. స్నేహితులను కూడా కలవలేదు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఏదైనా టూర్‌కి ప్లాన్ చేస్తే తప్పకుండా నన్ను తీసుకెళ్లేవారు. ఇప్పుడు నేను బిజీగా ఉండటం వల్ల టూర్ల గురించి సమాచారం కూడా ఇవ్వట్లేదు. వీకెండ్స్‌లో కూడా పనిచేయడం బాధగా అనిపిస్తుంది. సెలవు తీసుకొని ఫ్యామిలీతో గడిపే సమయం కోసం ఎప్పుడూ ఎదురుచూస్తుంటాను' అని చెప్పింది రష్మిక మందన్న. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా' 'కుబేర' చిత్రాలతో భారీ విజయాలను సొంతం చేసుకున్న ఆమె.. ప్రస్తుతం 'థామ' 'ది గర్ల్‌ఫ్రెండ్' 'మైసా' అనే చిత్రాల్లో నటిస్తున్నది.



# ఇందిరమ్మ..కాలనీకి..అన్నీ...అవస్థలే

- ఇవ్వడమెందుకు..?...సౌకర్యాలు..కల్పించకపోవడమెందుకు..? - 16 సంవత్సరాలుగా...ఇదే..దుస్థితి
- ఓట్ల కోసమే..మేమా..అంటున్న...స్థానికులు - కనీస సౌకర్యాలు లేక..సమస్యలతో సతమతమవుతోన్న...కాలనీ వాసులు





(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : ప్రభుత్వాలు మారుతున్నాయి..పాలకులూ మారుతూనే ఉన్నారు. కానీ నంద్యాల జిల్లా, పాణ్యం నియోజకవర్గం,కల్లూరు మండల పరిధిలోని కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ వాసుల తలరాతలు మాత్రం మారడమే లేదు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ కాలనీకి సంబంధించి దాదాపుగా 2,500ల మందికి అప్పటి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సెంటు స్థలం చొప్పున స్థలం కేటాయించింది. ఈ నేపథ్యంలో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అయితే...స్థలాలు కేటాయించిన పాలకులు, అధికారులు...ఆనక మౌళిక సదుపాయాల కల్పన మాత్రం విస్మరించారు. ఇది జరిగి...దాదాపుగా...16 ఏళ్లు గడిచాయి...ఇప్పటికీ...యధాస్థితి...ఈ కాలనీలో వంద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అంటే..రమారమి... 700ల మంది నివసిస్తున్నపరిస్థితి.. అయినప్పటికీ...ఈ కాలనీలో...కనీస సౌకర్యాలు మాత్రం కానరాని దుస్థితి..నెలకొంది. ఈ కాలనీలో తాగ నీరు లేదు, రాక, పోకలు సాగించాలంటే రహదారులు లేవు, మురుగు నీరు పోవాలంటే...డ్రైనేజీ వ్యవస్థ లేని దురవస్థ..ప్రతి ఎన్నికల సందర్భంలో నేతల పర్యటనలు మాత్రం ఈ ప్రాంతంలో కొనసాగుతాయి..అయితే..ఆనక..అంటే..గెలిచాక...మళ్ళీ...ఈ కాలనీ వైపు చూడని పరిస్థితి...ఇలాంటి పరిస్థితుల్లో అస్సలు మేమెలా బతకాలని స్థానికులు ఎలుగెత్తి ప్రశ్నిస్తున్నారు. కనీసం...ఇన్నేళ్లయిన తరువాతైనా...తమ కాలనీ సమస్యల పరిష్కారానికి శ్రమించాలని స్థానిక ఎమ్మెల్యేని వారు కోరుతున్నారు. మరి...16 ఏళ్ల పుణ్యకాలం పూర్తయిన తరువాతైనా...స్థానిక ప్రజాప్రతినిధులు స్పందింస్తారా..? లేక..అధికార యంత్రాంగమైనా...తగిన చర్యలు తీసుకుంటుందా..? అన్నది...వేచి...చూడాల్సిందే..



# వింబుల్డన్ క్వార్టర్ ఫైనల్లో నొవాక్ జొకోవిచ్

మన గళం : ఏడుసార్లు చాంపియన్ నొవాక్ జొకోవిచ్ వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టాడు. సోమవారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో ఆరో సీడ్ జొకోవిచ్ 1-6, 6-4, 6-4, 6-4తో 11వ సీడ్ అలెక్స్ డిమినార్‌పై గెలిచాడు. ఈ వేదికపై జొకో క్వార్టర్స్ చేరడం ఇది 16వసారి. మరో ప్రీక్వార్టర్‌ఫైనల్లో 22వ సీడ్ కొబోలీ 6-4, 6-4, 6-7 (7), 7-6 (2)తో సిలిచ్‌కు చెక్ పెట్టాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రీక్వార్టర్‌ఫైనల్లో డిఫెండింగ్ చాంప్ అల్కారజ్ 6-7 (7), 6-3, 6-4, 6-4తో 14వ సీడ్ రుబ్లేవ్‌పై పోరాడి గెలిచాడు. మరో మ్యాచ్‌లో నోరీ 6-3, 7-6 (4), 6-7 (9), 6-7 (7), 6-3తో జారీని చిత్తు చేశాడు. మహిళల సింగిల్స్‌లో అన్‌సీడెడ్ బెలిండా బెన్సిక్ 7-6 (4), 6-4తో 18వ సీడ్ అలెగ్జాండ్రోవాకు షాకిచ్చి క్వార్టర్స్‌కు చేరింది. ఇతర రౌండ్-16 మ్యాచ్‌ల్లో 13వ సీడ్ అనిసిమోవా 6-2, 5-7, 6-4తో 30వ సీడ్ ఎన్‌సోకోవాపై, 19వ సీడ్ సంసనోవా 7-5, 7-5తో బౌజాసపై విజయంతో ముందంజ వేశారు.

ప్రీక్వార్టర్స్‌లో భాంబ్రీ జోడీ ఓటమి: పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాడు యుకీ భాంబ్రీ/రాబర్ట్ గాలోవే (అమెరికా) జోడీ జోరుకు ప్రీక్వార్టర్స్‌లో బ్రేక్ పడింది. రౌండ్-16 పోరులో స్పెయిన్, అర్జెంటీనా జంట గ్రానోలెర్స్/జెబలోస్ 6-4, 3-6, 7-6 (4)తో భాంబ్రీ ద్వయంపై నెగ్గింది. మిక్స్‌డ్ డబుల్స్ రౌండ్-16 మ్యాచ్‌లో భాంబ్రీ/జియాంగ్ (చైనా) జంట 6-7 (8), 3-6తో మార్సెలో (ఎల్‌సాల్వెడార్)/జాంగ్ (చైనా) జోడీ చేతిలో ఓటమి పాలైంది.




# రికార్డును వద్దనుకున్నాడు..!

మన గళం : టెస్టు క్రికెట్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (400 నాటౌట్) అరుదైన రికార్డును అధిగమించాలనేది ప్రతి క్రికెటర్ చిరకాల స్వప్నం. టెస్టుల్లో రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా ముల్డర్. 297 బంతుల్లో ముల్డర్ మూడొందల మార్క్‌ను అందుకొన్నాడు. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో సెహ్వాగ్ 278 బంతుల్లోనే త్రిశతకం బాదాడు. ముల్డర్ ఏ367గ లారా రికార్డుకు 33 పరుగుల దూరంలో ఇన్నింగ్స్ డిక్లేర్ టెస్టు క్రికెట్‌లో వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా (400 నాటౌట్) అరుదైన రికార్డును అధిగమించాలనేది ప్రతి క్రికెటర్ చిరకాల స్వప్నం. కానీ, ఆ రికార్డుకు కేవలం 33 పరుగుల దూరంలోనే ఉన్నా వద్దనుకున్నాడు. దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్ (334 బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్స్‌లతో 367 నాటౌట్) చరిత్ర సృష్టించే అరుదైన అవకాశాన్ని కాదనుకుని నిస్వార్థంగా ఆలోచించి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాడు. జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో ఆటకు రెండో రోజు నిన్నటి స్కోరు 465/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన దక్షిణాఫ్రికా 626/5 వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్ ముల్డర్ త్రిశతకం పూర్తి చేసుకోవడంతోపాటు జోరు మీదున్నాడు. ఈ క్రమంలో లారా క్వాడ్రపుల్ సెంచరీ రికార్డును బద్దలుకొడతాని అందరూ భావించారు. కానీ, 33 పరుగుల దూరంలో ఉండగా దక్షిణాఫ్రికా అనూహ్యంగా ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అయితే, సౌతాఫ్రికా తరఫున అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్‌గా హషీమ్ ఆమ్లా (311)ను ముల్డర్ వెనక్కినెట్టాడు. కాగా, తొలి ఇన్నింగ్స్‌లో 170 రన్స్‌కే కుప్పకూలిన జింబాబ్వే ఫాలో ఆన్‌లో పడింది. సీన్ విలియమ్స్ (83 నాటౌట్)కు సహకారం అందలేదు. స్పిన్నర్ ప్రినెలన్ సుబ్రయన్ 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం 456 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన జింబాబ్వే సోమవారం ఆట ఆఖరికి 51/1 స్కోరు చేసింది.




# ఐసీసీ సీఈఓగా సంజోగ్ గుప్తా

మన గళం : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సీఈఓగా సంజోగ్ గుప్తా నియమితుడయ్యాడు. సంజోగ్ పేరును ఐసీసీ చైర్మన్ జైషా సోమవారం అధికారికంగా ప్రకటించాడు. ప్రస్తుతం సంజోగ్ జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగానికి సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. 2010లో స్టార్ ఇండియాలో జర్నలిస్టుగా చేరిన సంజోగ్ అంచెలంచెలుగా ఎదిగాడు. కొత్త క్రికెట్ వ్యూహాలను రూపకల్పన చేయడంలో, క్రీడా సంబంధిత వ్యాపార రంగంలో సంజోగ్‌కు అపార అనుభవముందని జైషా తెలిపాడు. ఇక, ఈ పోస్టుకు 25 దేశాల నుంచి 2,500 దరఖాస్తులు రాగా, వడపోత అనంతరం 12 మందితో తుది జాబితాను తయారు చేసి, వారి నుంచి సంజోగ్‌ను ఎంపిక చేశామన్నాడు.



# ప్రపంచ చాంపియన్‌షిప్‌పై భారత ఆర్చర్ల గురి..!

మన గళం : ఈ ఏడాది గ్వాంగ్జు (కొరియా) వేదికగా జరగాల్సి ఉన్న ప్రపంచ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో పతకాలు కొల్లగొట్టాలనే ప్రణాళికలో ఉన్న భారత ఆర్చర్లు.. అందుకు గాను మంగళవారం నుంచి మాడ్రిడ్ వేదికగా మొదలుకానున్న ప్రపంచకప్‌లో ఆఖరి స్టేజ్ (4)ను ఉపయోగించుకోవాలని భావిస్తున్నారు. జూలై 7 నుంచి 13 దాకా ఈ టోర్నీ జరుగనుండగా.. 49 దేశాల నుంచి సుమారు 300 మంది ఆర్చర్లు బరిలో ఉన్నారు. కాంపౌండ్, రికర్వ్ విభాగాల్లో సీనియర్లు, జూనియర్లతో కలిసి భారత జట్టు సమతూకంగా ఉంది. కాంపౌండ్ కేటగిరీలో సీనియర్ ఆర్చర్లు అతాను దాస్, అభిషేక్ వర్మ, ఒజాస్, అదితి గోపీచంద్‌తో పాటు యువ ఆటగాట్ల్లైన ఆనంద్‌రావ్, సోమనాథ్ షిండే, దీపికా కుమారి, అంకితా పోటీలో ఉన్నారు. రికర్వ్‌లో బొమ్మదేవర ధీరజ్, నీరజ్, తరుణ్‌దీప్‌తో పాటు రాహుల్ సింగ్ భారత పతక ఆశలు మోయనున్నాడు. రికర్వ్ మహిళల విభాగంలో తెలంగాణకు చెందిన తానిపర్తి చికిత, ఆంధ్ర అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ, ప్రణీత్ కౌర్ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.



# జాతీయస్థాయిలో గాడియంకు పతకాల పంట

మన గళం : జాతీయస్థాయి జిమ్నాస్టిక్స్ ఈవెంట్ 'జిమ్‌క్విన్ 2025' రెండో ఎడిషన్‌లో హైదరాబాద్‌కు చెందిన ది గాడియం స్కూల్ విద్యార్థులు పతకాల పంట పండించారు. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన వివిధ అకాడమీలు, పాఠశాలల నుంచి సుమారు 850 మంది యువ జిమ్నాస్ట్‌లు రిథమిక్, డాన్స్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌తో పాటు ఫ్లోర్ రొటీన్స్ గ్రూప్ అక్రోబాటిక్స్ ఈవెంట్లలో సత్తా చాటారు. ఈ పోటీల్లో ఆతిథ్య గాడియం స్కూల్ విద్యార్థులు ఏకంగా 113 స్వర్ణాలు, 150 వెండి, 168 కాంస్య పతకాలతో కలిపి మొత్తంగా 431 పతకాలను గెలుచుకున్నారు. తమిళనాడులోని సేలం నుంచి వచ్చిన హై ట్కప్లెయర్స్.. 231 పతకాలతో రెండో స్థానంలో నిలిచింది. సోమవారం జరిగిన ముగింపు వేడుకల్లో గాడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కె. కీర్తిరెడ్డి విజేతలకు బహుహతులు అందజేశారు.




# చిక్కుల్లో ఆర్సీబీ పేసర్..!

మన గళం : ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పేసర్ యశ్ దయాల్ చిక్కుల్లో పడ్డాడు. లైంగిక వేధింపులకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మోసం చేశాడని ఘాజియాబాద్‌కు చెందిన మహిళ ఇచ్చిన ఫిర్యాదులో పోలీసులు అతడిపై భారత న్యాయ సంహితలోని సెక్షన్ 69 కింద కేసు రిజిస్టర్ చేశారు. ఆరోపణలు రుజువైతే స్పీడ్‌స్టర్‌కు 10 ఏళ్ల జైలు శిక్ష పడడం ఖాయమని చెబుతున్నారు పోలీసులు. ఈమధ్యే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కి విన్నవించే కేంద్రంలో దయాల్ తనను మోసం చేశాడని సదరు మహిళ బాధను వెళ్లబోసుకుంది. దాంతో, కేసు నమోదు చేసి.. ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు దయాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దయాల్‌పై లైంగిక వేధింపుల కేసు పెట్టిన ఆమె సంచలన విషయాల్ని తన ఫిర్యాదులో పేర్కొంది. 'దయాల్, నేను ఐదేళ్లు రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. అతడు నన్ను వాళ్ల కుటుంబానికి పరిచయం చేశాడు. దాంతో, నన్ను పెళ్లి చేసుకుంటాడని నమ్మాను. కానీ, అతడు నమ్మించి మోసం చేశాడు.




Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310